ప్రజాశక్తి
మంగళవారం 10 అక్టోబరు 2023
5
శ్రీకాకుళం




వార్డు వాలంటీర్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

శ్రీకాకుళం అర్బన్ : శ్రీకాకుళం నగరపాలక సంస్థ, మున్సిపాల్టీల్లో ఖాళీగా ఉన్న వార్డు వాలంటీర్లకు అర్హులైన నిరుద్యోగ యువతీ యువకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10 నుంచి 16వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 18న మౌఖిక పరీక్షలు నిర్వహించి, ఎంపికైన వారిని విధుల్లోకి తీసుకోనున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు పదో తరగతి తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని స్పష్టం చేశారు. వార్డు వాలంటీర్లుగా ఏ వార్డు పరిధిలో పనిచేయాలని ఆశిస్తారో వారు ఆ వార్డునకు చెందిన వారై ఉండాలని తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబరు 30వ తేదీ నాటికి 18 నుంచి 35 ఏళ్ల లోపు వయసు కలిగి ఉండాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు తమ ఆధార్ నంబరు, విద్యార్హత, కుల ధ్రువీకరణ పత్రాలు, పాస్‌పోర్టు సైజ్‌ఫొటో తదితర వాటిని https://graMmawardsachivalayam.ap.gov.in అప్‌లోడ్ చేయాలని వివరించారు.

జీడి రైతుకు దగా

- విదేశీ పిక్కలకు కేంద్రం దిగుమతి సుంకం తగ్గింపు
- దళారుల దయాదాక్షిణ్యానికి రైతులను వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ప్రశ్నించని టిడిపి, జనసేన
- రైతులను చైతన్యపరిచేందుకు నడుంబిగించిన సిపిఎం
- నేడు కాశీబుగ్గలో రాష్ట్ర సదస్సు



జీడి రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దగా చేస్తున్నాయి. విదేశీ జీడిపిక్కల దిగుమతులపై సుంకాన్ని తగ్గించి దేశీయ రైతులకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీరని ద్రోహం చేస్తోంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన జీడి పంటకు మద్దతు ధర ప్రకటించకుండా, కొనుగోళ్లు చేయకుండా దళారుల దయాదాక్షిణ్యానికి వదిలేస్తోంది. 80 కేజీల జీడిపిక్కల బస్తాకు రూ.16 వేలు, ప్రభుత్వం ఆర్‌బికెల ద్వారా కొనుగోలు వంటి డిమాండ్లతో ఆరు నెలలుగా పలురూపాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పైగా జీడిపిక్కలకు ధర, కొనుగోళ్లపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందంటూ రైతులను మభ్యపెట్టే మాటలు చెప్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన టిడిపి, జనసేన నోరు మెదపడం లేదు. ఈ నేపథ్యంలో జీడి రైతులకు జరుగుతున్న అన్యాయం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి, ప్రశ్నించలేని ప్రతిపక్షాల తీరును వివరించి రైతులను చైతన్యపరచాలని సిపిఎం నిర్ణయించింది. అందులో భాగంగా కాశీబుగ్గలోని టికెఆర్ కళ్యాణ మండపంలో మంగళవారం రాష్ట్ర సదస్సు నిర్వహిస్తోంది.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో జీడి రైతుల కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తోంది. మద్దతు ధర వస్తుందని ఆశతో నేటికీ రైతులు పిక్కలను అమ్మకుండా దాచుకున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో 70 వేల ఎకరాలకు పైగా జీడి సాగు ఉందని ఉద్యానశాఖ అధికారులు చెప్తున్నారు. సాధారణంగా ఎకరాకు ఐదు బస్తాల దిగుబడి వస్తుందని అధికారుల అంచనా. ఉద్దానం ప్రాంతంలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వ్యాపారులు జీడి పంట కొనుగోళ్లు ప్రారంభించారు. ఏప్రిల్ రెండో వారం వరకు 80 కేజీల బస్తాకు రూ.10,500 వరకు చెల్లించారు. పంట చేతికి రావడం, రైతుల వద్ద పుష్కలంగా పిక్కలు ఉండడంతో, క్రమేణా ధర తగ్గిస్తూ రూ.ఎనిమిది వేల వరకు ఇచ్చారు.

పప్పుకు రేటు... రైతులకు పోటు

పలాస జీడిపప్పుకు మంచి రేటున్నా, ముడిసరుకుకు ధర రాకపోవడంపై రైతులకు అంతుచిక్కడం లేదు. 80 కేజీల జీడిపిక్కలను ప్రాసెస్ చేయిస్తే 25 కేజీల పప్పు దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో కేజీ పప్పు రూ.700 నుంచి రూ.800 పలుకుతోంది. ఈ లెక్కన 25 కేజీలకు రూ.17,500 నుంచి రూ.20 వేల వరకు వస్తోంది. దీంతో పాటు 65 కేజీల జీడి తొక్కు వస్తుంది. కేజీ రూ.15కు అమ్మినా రూ.975 వస్తుంది. మొత్తం కలిపి రూ.18,475 నుంచి రూ.20,975 వరకు వస్తోంది. ప్రాసెసింగ్, కూలీల ఖర్చులు, విద్యుత్ ఛార్జీలు, వ్యాపారం లాభం అన్నీ కలిపి రూ.రెండు వేలు మినహాయిస్తే రూ.16,475 నుంచి రూ.18,975 మిగులుతోంది. రైతులు ప్రస్తుతం రూ.16 వేలు అడగడం సమంజసమే అన్న అభిప్రాయం అంతటా వినిపిస్తోంది.

మూడేళ్లుగా మోసమే...

జీడి పిక్కల కొనుగోళ్లు, మద్దతు ధర విషయంలో స్థానిక మంత్రి సీదిరి అప్పలరాజు మూడేళ్లుగా రైతులను మోసం చేస్తూనే ఉన్నారు. 2020లో వ్యాపారులు, రైతులతో సమావేశం నిర్వహించి 80 కేజీల జీడిపిక్కల బస్తాకు రూ.10 వేలుగా ప్రకటించారు. అందులో ప్రభుత్వం తరుపున రూ.వెయ్యి చెల్లిస్తామని హామీనిచ్చారు. ఇప్పటివరకు ఆ డబ్బులు ఇవ్వలేదు. తర్వాత సంవత్సరం ప్రభుత్వమే పిక్కలను కొంటుందని, 80 కేజీల బస్తాకా లేక క్వింటాకా ధర నిర్ణయంలో ఉందంటూ మంత్రి అప్పలరాజు ఆ ఏడాది ఊరించారు. ఇప్పటివరకు ఆ డబ్బులూ ఇవ్వలేదు. ఇప్పుడు మళ్లీ ఏమీ తెలియనట్లు ఈ ఏడాది జూలై 19వ తేదీన వ్యాపారులు, రైతులతో సమావేశం నిర్వహించిన మంత్రి అప్పలరాజు రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండానే బస్తాకు రూ.తొమ్మిది వేలు ఇచ్చేయండంటూ వ్యాపారులను ఆదేశించి సమావేశం ముగించారు. జీడిపిక్కలకు 80 కేజీల బస్తాకు రూ.తొమ్మిది వేలకు కొనాలంటూ వ్యాపారులకు ఉచిత సలహా ఇచ్చారు. జీడిపంట చేతికొస్తున్న మార్చిలోనే వ్యాపారులు రూ.పది వేల వరకు చెల్లించారు. బస్తాకు రూ.వెయ్యి తగ్గించి రూ.తొమ్మిది వేలకు కొనుగోలు చేయాలనడంపై రైతులు మండిపడుతున్నారు. పైగా వ్యాపారులకు మేలు చేసేలా కొత్త ప్రతిపాదనను తీసుకొచ్చారు. ఇప్పటివరకు రైతుల నుంచి తూకం వేసి జీడి పిక్కలను కొనుగోలు చేస్తున్న వ్యాపారులకు ఇక ఆ శ్రమ అవసరం లేకుండా చేసేందుకు ప్రభుత్వమే వారికి రైతు భరోసా కేంద్రాల ద్వారా పిక్కలను కొని వ్యాపారులకు ఇస్తామని చెప్తున్నారు. రైతులకు మేలు చేయాల్సిన మంత్రి, వ్యాపారులకు ప్రయోజనం చేకూరేలా వ్యవహరించడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రశ్నించని టిడిపి, జనసేన

జీడిపిక్కలకు ధర, కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేస్తున్నా ప్రధాన ప్రతిపక్షం టిడిపి, జనసేన కనీసం ప్రశ్నించడం లేదు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విదేశీ పిక్కల దిగుమతులపై సుంకాన్ని తగ్గించడంతో పాటు ఎస్ఇజెడ్‌లకు మరింత స్వేచ్ఛగా దిగుమతులకు అవకాశం కల్పించింది. దీంతో దేశీయ జీడి రైతులు నష్టపోతున్నారు. జీడిపిక్కలకు రూ.16 వేలు మద్దతు ధర ప్రకటించాలని, ప్రభుత్వమే కొనుగోళ్లు చేయాలని రైతులు ఆరు నెలలుగా ఆందోళన చేస్తున్నా, దానిపై కనీసం మాట్లాడకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

కాశీబుగ్గలో నేడు సదస్సు

జీడికి గిట్టుబాటు ధర, జీడి పంట సమగ్రాభివృద్ధికి బోర్డు ఏర్పాటు వంటి ప్రధాన డిమాండ్లతో సిపిఎం ఆధ్వర్యాన కాశీబుగ్గలో నేడు రాష్ట్ర సదస్సును నిర్వహించనున్నారు. స్థానిక టికెఆర్ కళ్యాణ మండపంలో ఉదయం పది గంటలకు ప్రారంభం కానుంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్య వక్తగా పాల్గోనున్న సదస్సులో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్, ఎపి రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి కె.మోహనరావు పాల్గొని ప్రసంగించనున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

నాడు-నేడు పనులు వేగవంతం

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చే నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని కలెక్టర్, సమగ్ర శిక్ష జిల్లా చైర్మన్ శ్రీకేష్ లాఠకర్ అధికారులను ఆదేశించారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యాన జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో రూ.32 కోట్ల నాడు-నేడు నిధులు అందుబాటులో ఉన్నాయని, పనులు పూర్తి చేసిన వారికి బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో 30 మండలాలకు గానూ నాడు-నేడు రెండో దశలో 1056 పాఠశాలల్లో పనులు జరుగుతున్నాయని తెలిపారు. పురోగతిలో వెనుకబడిన రణస్థలం, సోంపేట, జలుమూరు, పొందూరు మండలాల ఎంఇఒ, అసిస్టెంట్ ఇంజినీర్లను పనుల జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే సమీక్షకు పూర్తి వివరాలతో హాజరు కావాలని ఆదేశించారు. పాఠశాలల పనులకు సిమెంట్, ఇసుక కొరత లేదన్నారు. బిల్లులు సమర్పించే కంప్యూటర్ల సాఫ్ట్‌వేర్లలో సైతం ఎలాంటి సాంకేతిక లోపం లేదని స్పష్టం చేశారు. పనులు చేపట్టే ఏజెన్సీలకు ఈ విషయం స్పష్టం చేయాలన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సమగ్ర శిక్ష ఎపిసి ఆర్.జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ ఉద్యోగుల ఆందోళన



నిరసన తెలుపుతున్న పోస్టల్ ఉద్యోగులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

పోస్టల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ అఖిల భారత తపాలా ఉద్యోగ సంఘాల సమన్వయ కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్త నిరసనల్లో భాగంగా శ్రీకాకుళం పోస్టల్ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. డివిజనల్ అధికారులకు సమస్యలతో కూడిన వినతిపత్రాలను పోస్టల్ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు అందజేశారు. ఈ సందర్భంగా పోస్టుమెన్ యూనియన్ జిల్లా కార్యదర్శి బాబూరావు మాట్లాడుతూ ఉత్తరాల బట్వాడా సమాచారం పోస్టుమెన్‌లు తమ సొంత మొబైల్ ఫోన్ల ద్వారా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని వేధించడం, అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయలేని ఉద్యోగులపై కక్షపూరితంగా వేధించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. గ్రూప్-సి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి గణపతి మాట్లాడుతూ కాలం చెల్లిన కంప్యూటర్లు, ప్రింటర్లను మార్చకుండా, తగిన నెట్‌వర్క్ సదుపాయాలు కల్పించకుండా రోజువారీ లక్ష్యాలను నిర్దేశించడం తగదన్నారు. లక్ష్యాల పేరుతో నిత్యం ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తున్నారని, ఇటువంటి కక్షపూరిత చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల జిల్లా కార్యదర్శి నందికేశ్వరరావు మాట్లాడుతూ చిరుద్యోగులైన జిడిఎస్‌లకు రిటైర్మెంట్ సమయంలోనే వారికి రావాల్సిన బెనిఫిట్స్ అందజేయాలన్నారు. టార్గెట్ల పేరుతో జిడిఎస్ ఉద్యోగులను వేధించడం మానుకోవాలన్నారు. పోస్టల్ పెన్షనర్స్ సంఘం నాయకులు చంద్రశేఖర్ సంఘీబావం తెలిపారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు యు.వి రమణ, పాత్రో వెంకటేష్, చిన్నారావు, బి.ఎస్.ఆర్ మూర్తి, గురన్న ప్రకాశరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వామపక్షాల నాయకులు

విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా...

ఆందోళనబాట

- 12న రౌండ్‌టేబుల్ సమావేశం
- 15న విద్యుత్ ఎస్ఇ కార్యాలయం వద్ద ధర్నా
- వామపక్షాల నాయకులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

స్మార్ట్‌మీటర్లు రద్దు చేయాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈనెల తొమ్మిది నుంచి 15వ తేదీ వరకు చేపడుతున్న ఆందోళనా కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.శ్రీరామ్మూర్తి, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ పిలుపునిచ్చారు. నగరంలోని క్రాంతి భవనంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల డబ్బులను దోచుకుంటున్నారని, మరొకవైపు కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ కార్పొరేట్ల జేబులు నింపుతున్నారని విమర్శించారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా ఈనెల 12వ తేదీన రౌండ్‌టేబుల్ సమావేశం, 15న ఎస్ఇ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ, దుకాణానికి స్మార్ట్ మీటరు పెట్టబోతున్నారని, దాని ఖర్చు పెట్టిన కనెక్షన్‌పై సుమారు రూ.13 వేలు ఉంటుందన్నారు. ఈ మొత్తాన్ని జనమే చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రతి నెలా రూ.120 నుంచి రూ.150 వరకు పదేళ్ల పాటు వినియోగదారుల నుంచి వసూలు చేస్తారని తెలిపారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. వామపక్ష నాయకులు వామపక్ష నాయకులు ఎల్ శ్రీనివాసరావు డోల శంకర్రావు నిమ్మల కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

'స్పందన'కు వినతుల వెల్లువ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి వినతులు వెల్లువెత్తాయి. పలు వ్యక్తిగత, సామాజిక సమస్యలపై 175 వినతులు వచ్చాయి. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్ వినతులు స్వీకరించారు. సారవకోట మండలం బద్రిలో 1984లో రోడ్డు నిర్మాణానికి సేకరించిన భూములకు నేటికీ నష్టపరిహారం చెల్లించలేదని ఆ గ్రామానికి చెందిన పలువురు ఫిర్యాదు చేశారు. నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. వంశధార నిర్వాసితులకు అదనపు పరిహారం పూర్తిస్థాయిలో చెల్లించలేదని పలువురు నిర్వాసితులు ఫిర్యాదు చేశారు. భూములు కోల్పోయి, గ్రామాలను ఖాళీ చేసి ఏళ్లు గడుస్తున్నా పరిహారం చెల్లింపులో జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వంశధార ప్రాజెక్టు నుంచి ఇచ్ఛాపురం వరకు తాగునీరు అందించే ప్రాజెక్టు పైపులైన్లను సాగు భూముల్లో వేశారని, రైతులకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా పంట పొలాల్లో తవ్వకాలు చేపట్టారని తెలిపారు. శ్రీకాకుళం రూరల్ మండలం గణగళ్లవానిపేటలో భూ ఆక్రమణలు తొలగించాలని మత్స్యకార సహకార సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు మైలపల్లి నర్సింగరావు ఫిర్యాదు చేశారు. కెజిబివిల్లో 18 ఏళ్లుగా పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీలను తొలగించారని, వారిని పునరుద్ధరించి నియామకాలు ఇవ్వాలని పలువురు మహిళలు వినతిపత్రం అందజేశారు.



సమస్యను వింటున్న జాయింట్ కలెక్టర్ నవీన్

ఇద్దరు తహశీల్దార్లకు షోకాజ్ నోటీసులు

స్పందనతో పాటు జగనన్నకు చెబుదాంలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను జెసి ఆదేశించారు. నిర్ణీత కాల వ్యవధిలోగా పరిష్కరించని టెక్కలి, హిరమండలం తహశీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. స్పందన అనంతరం జిల్లా ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. ఫిర్యాదుదారులకు ఇచ్చే సమాధానం పూర్తి వివరాలతో ఉండాలన్నారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, సమగ్ర శిక్ష ఎపిసి రోణంకి జయప్రకాష్, డిఎస్ఒ వెంకటరమణ, డ్వామా పీడీ చిట్టిరాజు, డిఎంహెచ్ఒ మీనాక్షి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

శ్రీకాకుళం నగరంలోని డే అండ్ నైట్ కూడలి సమీపంలోని అండర్ డ్రైనేజీ పనులు చేపడుతున్నందున ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఈనెల 11వ తేదీ నుంచి కొన్ని ఆంక్షలను అమలు చేస్తున్నట్లు శ్రీకాకుళం ట్రాఫిక్ డిఎస్‌పి సిహెచ్.జి.వి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో ప్రధాన రోడ్డు ఏడు రోడ్ల కూడలి నుంచి డే అండ్ నైట్ కూడలి మీదుగా ఆర్‌టిసి కాంప్లెక్స్ వైపు పాలకొండ రోడ్డులో డే అండ్ నైట్ సమీపంలో అండర్ డ్రైనేజీ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

రూట్-1లో ఏడు రోడ్ల కూడలి నుంచి కాంప్లెక్స్‌కు వెళ్లాల్సిన వాహనాలు (కారు, ఆటో, ద్విచక్ర వాహనాలు) డే అండ్ నైట్ కూడలి వద్ద సింధూర ఆస్పత్రి రోడ్డు మీదుగా ఆర్ట్స్ కళాశాల రోడ్డు, అంబేద్కర్ కూడలి నుంచి కాంప్లెక్స్‌కు మళ్లిస్తున్నట్లు తెలిపారు.

రూట్-2లో జాతీయ రహదారి నుంచి కిమ్స్ రోడ్డు మీదుగా నగరంలోకి వచ్చే వాహనాలను కొత్త బ్రిడ్జికి ఎడమ వైపు తిరిగి సింధూర ఆస్పత్రి రోడ్డు మీదుగా ఆర్ట్స్ కళాశాల రోడ్డు, అంబేద్కర్ కూడలి నుంచి కాంప్లెక్స్‌కు మళ్లిస్తున్నట్లు తెలిపారు.

రూట్-3లో ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి అంబేద్కర్ కూడలి, డే అండ్ నైట్ కూడలి మీదుగా ఏడు రోడ్ల కూడలికి వెళ్లే వాహనాలకు ఎటువంటి ఆంక్షలు లేవని స్పష్టం చేశారు. విశాఖపట్నం నుంచి నగరంలోకి వచ్చే ఆర్‌టిసి, ప్రయివేటు బస్సులు కిమ్స్ రోడ్డు మీదుగా కాకుండా కొత్తరోడ్డు మీదుగా కాంప్లెక్స్‌కు రావాల్సి ఉంటుందని తెలిపారు.

శ్రీకాకుళం కాంప్లెక్స్ నుంచి విశాఖపట్నం, విజయనగరం వైపు వెళ్లే ఆర్‌టిసి, ప్రైవేటు బస్సులు బలగ ఆస్పత్రి కూడలి మీదుగా కొత్తరోడ్డు నుంచి జాతీయ రహదారికి వెళ్లాలని సూచించారు. కాంప్లెక్స్ నుంచి డేఅండ్‌నైట్ కూడలి మీదుగా ఏడురోడ్ల కూడలికి పాతబస్టాండ్ నుంచి కాంప్లెక్స్ వైపు బస్సులు, భారీ వాహనాలను అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు ఈనెల 11వ తేదీ నుంచి డ్రైనేజీ పనులు పూర్తయ్యే వరకు కొనసాగుతాయని తెలిపారు.

పాలకుల నిర్లక్ష్యంతోనే జిల్లా వెనుకబాటు

'యువ గర్జన'లో జనసేన రాష్ట్ర నాయకులు విశ్వక్‌సేన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లా వెనుకబాటుకు పాలకుల నిర్లక్ష్య వైఖరే కారణమని జనసేన రాష్ట్ర నాయకులు డాక్టర్ సయ్యద్ విశ్వక్‌సేన్ విమర్శించారు. నగరంలోని రామలక్ష్మణ కూడలి వద్ద జనసేన ఆధ్వర్యాన యువ గర్జనను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రాకపోవడానికి, ఇక్కడి ప్రజలు పొట్ట చేత పట్టుకొని ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిపోవడానికి ప్రభుత్వాల విధానాలే కారణమన్నారు. జిల్లాలో సహజ సంపదలు ఉన్నాయని, సుదీర్ఘ తీరప్రాంతం ఉన్నా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. చేపల వేట సాగక మత్స్యకారులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడికి వెళ్లినా శ్రీకాకుళం జిల్లాకు చెందిన వలస కార్మికులు కనిపిస్తారని తెలిపారు. ఉద్యోగావకాశాల్లేక కుటుంబాలకు దూరంగా యువత వలస జీవులుగా ఉపాధి పొందుతున్నారని చెప్పారు. ఈ పరిస్థితులు మారాలన్న స్ఫూర్తితోనే యువగర్జనను ప్రారంభించామన్నారు. పవన్ కళ్యాణ్ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడితే జిల్లా పరిస్థితులకు అనుకూలంగా అందరి జీవన స్థితిగతులు మెరుగుపరుస్తారని తెలిపారు. ఇందుకు సంబంధించి మేనిఫెస్టోను రూపొందిస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం జిల్లా అభివృద్ధికి, వలసల నివారణకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గేదెల చైతన్య, పేడాడ రామ్మోహన్, కణితి కిరణ్, పలు జిల్లా, మండలస్థాయి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.



యువ గర్జనలో జనసేన నాయకులు

ఈ-క్రాప్ నమోదు గడువు పెంచాలి

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు

ఈ-క్రాప్ నమోదు గడువు పెంచాలని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు డిమాండ్ చేశారు. మండలంలోని సీతాపురంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో సుమారు 4.5 లక్షల ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు 80 శాతం పంటకు ఈ-క్రాప్ బుకింగ్ జరిగిందన్నారు. ఈ-క్రాప్ నమోదు కాని రైతులు పలు విధాలుగా నష్టపోతారని తెలిపారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో పంటల బీమా వర్తించకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పండితే రైతు భరోసా కేంద్రాల్లో అమ్ముకోవడానికి అవకాశం లేకుండా పోతోందని చెప్పారు. రైతుభరోసా పథకానికి అనర్హులవుతారని తెలిపారు. వీటిని దృష్టిలో పెట్టుకొని ఈ-క్రాప్ నమోదు గడువును ఈనెలాఖరు వరకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు రైతుసంఘం మండల నాయకులు బాలాజీ, భాస్కరరావు ఉన్నారు.



మాట్లాడుతున్న మోహనరావు



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

ఎస్‌పి స్పందనకు 54 వినతులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

స్పందన ఫిర్యాదులకు పరిష్కారం చూపాలని ఎస్‌పి జి.ఆర్ రాధిక పోలీస్ అధికారులను ఆదేశించారు. నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎఎస్‌పిలు టి.పి విఠలేశ్వరరావు, జె.తిప్పేస్వామితో కలిసి సోమవారం నిర్వహించిన ఎస్‌పి స్పందన కార్యక్రమానికి 54 వినతులు వచ్చాయి. ఇందులో కుటుంబ తగాదాలకు సంబంధించి 10, పౌర సంబంధమైనవి 15, మోసపూరితమైనవి 6, ఇతర ఫిర్యాదులు 23 వచ్చాయి. సమస్యలను ఎస్‌పి సావధానంగా విన్నారు. ప్రతి ఒక్కరినీ అర్జీల విషయాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత పోలీస్‌స్టేషన్ల పరిధిలోని అధికారులకు తక్షణమే ఫోన్ ద్వారా సమాచారం అందించి ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఫిర్యాదుదారులు 'స్పందన' ఫిర్యాదులను వారి పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లోనూ అందజేయవచ్చని చెప్పారు. జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులను విచారణ చేసి నిర్దేశించిన గడువు లోగా ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరిస్తామని భరోసానిచ్చారు.


మాట్లాడుతున్న గణపతి

జీడి సదస్సును విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- పలాస

సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన కాశీబుగ్గ టికెఆర్ కళ్యాణ మండపంలో మంగళవారం నిర్వహించనున్న జీడి మద్దతు ధరపై రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సులో జీడి రైతులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి పిలుపునిచ్చారు. పలాస, మందస ప్రాంతాల్లో జీడి సదస్సును విజయవంతం చేయాలని సోమవారం అవగాహన కల్పిస్తూ... పోస్టర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలపై భారాలు వేసి ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వ విధానాలను ప్రజల్లో ప్రచారం సాగించి చైతన్యర్చడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని అన్నారు. కార్మికులు, రైతులు, ప్రజలు పాల్గొని సదస్సును విజయవంతంతం చేయాలన్నారు. ఈ సదస్సుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.సూర్యనారాయణ, పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మందస మండల నాయకులు కె.కేశవరావు, రైస్ మిల్లు వర్కర్స్ యూనియన్ నాయకులు బి.బాలకృష్ణ, బి.దుర్యోధన, ఆర్.ఏకాసి, తులసిరాజు, ధర్మారావు, ఎన్.లచ్చయ్య, బి.పోలయ్య, బి.లచ్చయ్య, గుసిరి లచ్చుమయ్య పాల్గొన్నారు.


బంగారు పతకంతో రాజశేఖర్

పవర్ లిఫ్టింగ్‌లో యువకుని ప్రతిభ

అంతర్జాతీయ పోటీల్లో బంగారు పతకం

ప్రజాశక్తి- పొందూరు

నేపాల్ దేశంలోని పోకహరలో ఈనెల 5 నుంచి 9 వరకు నిర్వహించిన ఎస్‌బికెఎఫ్ 8వ అంతర్జాతీయ పోటీల్లో పవర్ లిఫ్టింగ్ విభాగంలో పొందూరు యువకుడు అద్భుత ప్రతిభను కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. పొందూరు పట్టణానికి చెందిన గంటా రాజశేఖర్ అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సీనియర్ విభాగంలో పాల్గొని విజేతగా నిలిచి బంగారు పతకం దక్కించుకున్నాడు. రాజశేఖర్ తండ్రి శ్రీనివాసరావు సాధారణ కూలీగా పనిచేస్తున్నాడు. పొందూరులోనే శిక్షణ తీసుకుంటూ రాజశేఖర్ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొంటున్నాడు. రాజశేఖర్ ప్రతిభపట్ల పొందూరు మానసవేణి హై స్కూల్ కరస్పాండెంట్ ఎంఅర్అర్‌సి హెచ్ కుమార్, పలువురు హర్షం వ్యక్తం చేసారు.

నేడు రాజకీయ పార్టీలతో సమావేశం

రణస్థలం రూరల్ : ఎస్‌ఎస్‌ఆర్-2024 ప్రకారం ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడమైందని ఎలక్షన్ డిటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, సభ్యులు హాజరు కావాలని కోరారు.

జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి


ఆమదాలవలస : ర్యాలీ నిర్వహిస్తున్న తెలుగు యువత నాయకులు

ప్రజాశక్తి- ఆమదాలవలస

జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బాబు కోసం నేను సైతం అంటూ జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు, ప్రధాన కార్యదర్శి పలక శంకర భాస్కర్ ఆధ్వర్యంలో పట్టణంలో తెలుగు యువత ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా టిడిపి కార్యాలయం నుండి లక్ష్మీ నగర్ జంక్షన్ వరకు అక్కడి నుండి టిడిపి దీక్షా శిబిరం వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా సైకో పోవాలి సైకిల్ రావాలి, ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అవినీతి రూ.3వేల కోట్లు అని ఒకసారి ఆ తరువాత రూ.300 కోట్లు అని ఒకసారి చివరికి రూ.27 కోట్లని తేల్చారన్నారు. అవినీతి మరకలేని చంద్రబాబుపై మరకలు అంటించాలని జగన్మోహన్ రెడ్డి చూస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ అక్రమ కేసులు బనాయిస్తూ జగన్మోహన్ రెడ్డి హిట్లర్‌లా పరిపాలిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు ఇదే విధంగా వ్యవహరిస్తే జగన్మోహన్ రెడ్డి అనే వ్యక్తి పాదయాత్ర చేసేవాడా అని ప్రశ్నించారు.


మెళియాపుట్టి : దీక్షలో పాల్గొన్న వెంకటరమణ

టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏర్పడి 42 సంవత్సరాలు కావస్తుందని రూ.300 కోట్లు పార్టీ విరాళాలు ఉండకూడదా అని ప్రశ్నించారు. కార్యకర్తల సభ్యత్వ నమోదు ద్వారా టిడిపికి విరాళాలు సమకూరాయన్నారు. వైసీపీ పార్టీ పెట్టి నాలుగు సంవత్సరాలు కావస్తున్నదని ఆ పార్టీకి 1200 కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని ఎవరికి మేలు చేకూరుస్తామని విరాళాలు సంపాదించారని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు, ఆనెపు రామక్రిష్ణ, నూకరాజు, మొదలవలస రమేష్, తెలుగు యువత సభ్యులు తమ్మినేని మోహన్, సజ్జ అజయ్, పొగిరి పైడిరాజు, తాడేల రాజారావు, కొర్ను నాగార్జున ప్రతాప్, బలగ చెంగలరావు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే ప్రజలకు మేలు కలగనున్నదని టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కొర్లకోటలో బాబుతో నేను కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సనపల ఢిల్లేశ్వరరావు, తమ్మినేని చంద్రశేఖర్, ఎంపిటిసి అన్నెపు భాస్కరరావు, ఉప సర్పంచ్ సువ్వారి కృష్ణారావు, టిడిపి మండల కార్యవర్గ సభ్యులు గొండు రవి పాల్గొన్నారు.

రణస్థలం రూరల్: తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ 27వరోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రివర్యులు, ఎచ్చెర్ల నియోజకవర్గ ఇంఛార్జి కిమిడి కళా వెంకటరావు ఆదేశాల మేరకు మండల టిడిపి నాయకులు కోష్ట పంచాయతీ మాజీ సర్పంచ్ పిషిణి జగన్నాథం నాయుడు ఆధ్వర్యంలో కోష్ట పంచాయతీ గ్రామస్తులు తమ నిరసన తెలియజేసారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పైడి అప్పాడదొర, ఎంపిడిఒ, ఎంపిటిసి ఆసిరినాయుడు, యువనాయకులు పిపిని హరి, పిసిని చిన్న, కార్యకర్తలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

నరసన్నపేట : చంద్రబాబు రిమాండ్‌కు నిరసనగా నరసన్నపేట పట్టణంలో టిడిపి నాయకులు చేపట్టిన దీక్ష సోమవారానికి 29వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు మాజీ ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, బగ్గు లక్ష్మణరావులు సంఘీభావం తెలిపారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి అడపా చంద్రశేఖర్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి శిమ్మ


నరసన్నపేట : అరగుండు గీయించుకుంటున్న నాయకులు

రామకృష్ణ, పోలాకి మండలం ఇలాపండ ధర్మారావులు అరగుండు కేశఖండన చేయించుకుని వినూత్న నిరసన తెలిపారు. మధ్యాహ్నం వీరికి మాజీ ఎమ్మెల్యే నిమ్మరసం తాగించి దీక్ష విరమింపచేశారు.

శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన టిడిపి నిరసన దీక్షలో పెద్దపాడు గ్రామస్తులు పాల్గొన్నారు. ముందుగా బాబుతో నేను అన్న పోస్టరును ప్రదర్శించారు. ముందుగా శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ప్రారంభించారు. కార్యక్రమంలో కలగ జగదీష్, కలగ శివ, పలువురు మహిళలు పాల్గొన్నారు.

పలాస : టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆధ్వర్యాన కాశీబుగ్గలో నిర్వహించిన నిరసన దీక్షలో రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, లోడగల కామేష్, బడ్డ నాగరాజు, గురిటి సూర్య నారాయణ, సూరాడ మోహనరావు, శశిభూషణరావు, సురేష్, సప్ప నవీన్, సంతోష్, గంగారాం, శసనపురి మురళి, చంద్రరావు, శ్రీను, రామకృష్ణ, సత్యం, నర్సింగ్, నర్సింహులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : టిడిపి నిరసన దీక్షలో మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్‌గౌడ, జిల్లా మహిళా ఉపాధ్యక్షులు బూర్ల లలితకుమారి, మండల తెలుగు యువత అధ్యక్షులు బసవ పరమేశ్వరరెడ్డి, వసంతరావు, అగ్గాల శ్రీనివాసరావు, సిలార్, ఒత్తుకోళ్ల చక్రి పాల్గొన్నారు.


పలాస : దీక్షలో పాల్గొన్న గౌతు శిరీష

ధాన్యం కొనుగోలుపై అప్రమత్తం

ఆమదాలవలస : ధాన్యం కొనుగోలుపై అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తహశీల్దార్ ఎస్. గణపతి అన్నారు. సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో పౌర సరఫరాల ఉప తహశీల్దార్, మండల వ్యవసాయాధికారి, విఆర్ఒలు, అగ్రికల్చర్ అసిస్టెంట్లతో ధాన్యం కొనుగోలుపై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పట్టాదారు పాస్ పుస్తకాలు పట్టుకుని సచివాలయంలోని అగ్రికల్చర్ అసిస్టెంట్ దగ్గరకు వెళ్లి తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలన్నారు. ఇకెవైసి చేయించుకుంటేనే రైతుల దగ్గర నుండి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయడానికి


మాట్లాడుతున్న తహశీల్దార్ గణపతి

వీలు అవుతుందన్నారు. ధాన్యం కొనుగోలు వాహనానికి ప్రభుత్వం జిపిఎస్ ట్రాకింగ్ సిస్టంను కొత్తగా ఏర్పాటు చేస్తుందని తెలిపారు. మండల ఎఒ మెట్ట మోహనరావు, పౌర సరఫరాలశాఖ డిటి దువ్వాడ అమర్నాథ్, గ్రామ రెవెన్యూ సహాయకులు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

ఆమదాలవలస: ఈనెల 11వ తేదీ విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్టు విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్తారు బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు బొడ్డేపల్లిపేట సబ్‌స్టేషన్ పరిధిలో రూరల్ పరిధిలోని అక్కులపేట, మండాది, ఈసర్లపేట, గాజుల కొల్లివలస, జొన్నవలస, రామచంద్రాపురం, పొన్నాంపేట, మునగవలస తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని పేర్కొన్నారు. ఈ అసౌకర్యాన్ని ప్రజలందరూ గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

ఓని గెడ్డకు గండి

ప్రజాశక్తి- బూర్జ


గండిని పూడ్చుతున్న రైతులు

మండలంలోని ఓని గడ్డకు గండి పడటంతో దిగువప్రాంత రైతులకు నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అప్పలపేట, కె.కె.రాజపురం, గోపిదేవిపేట, నరేంద్రపురం తదితర గ్రామాలు రైతులు వాపోతున్నారు. పలుమార్లు ఇరిగేషన్ అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకపోయిందని వాపోతున్నారు. ఓనిగడ్డ గండిని ఇసుక బస్తాలతో రైతులు పూడ్చినప్పటికీ ఫలితం లేకపోయింది. ఉన్నతాధికారులు స్పందించి వరి సాగుకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ ఏడాది ప్రారంభం నుంచి సరైన వర్షాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడి విపరీతమైన పెట్టుబడులు పెట్టి అప్పులు ఊబిలో కూరుకుపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.


దీక్ష చేస్తున్న సిబ్బంది

పంచాయతీ కార్మికుల నిరసన దీక్ష

టెక్కలి రూరల్ : టెక్కలి మేజరు పంచాయతీ పారిశుధ్య, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రికల్ సిబ్బంది మూకుమ్మడిగా విధులు బహిష్కరిస్తూ సమ్మెకి దిగి సోమవారం నిరసన దీక్షలో పాల్గొన్నారు. నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని, పిఎఫ్ ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేస్తూ... సిబ్బంది నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో టెక్కలిలో పంచాయతీ కుళాయిల ద్వారా తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులు, వీధి దీపాలు నిలిచిపోయాయి.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాగేశ్వరరావు

'ఐతమ్'లో పుస్తకావిష్కరణ

టెక్కలి రూరల్: టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఇఇఇ విభాగంలో అసోసియేట్ ప్రొఫెషర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ గురువులు నాయుడు పొన్నాడ నూతనంగా 'బేసిక్ ఎలక్ట్రికల్ అండ్ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్' అనే పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకాన్ని ఐతమ్ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తన ఛాంబర్‌లో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పుస్తకం కోసం వివరిస్తూ బిటెక్ మొదటి ఏడాదికి చెందిన అన్ని కోర్సుల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఆరెస్టా డీన్ డాక్టర్ డి.ఆజాద్, ఇఇఇ విభాగాధిపతి డాక్టర్ కె.కిరణ్‌కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది, రచయితను అభినందించారు.

ప్రకాశరావుకు మాతృవియోగం

ప్రజాశక్తి- లావేరు


ఈశ్వరమ్మ (ఫైల్)

లావేరు మాజీ జెడ్‌పిటిసి, టిడిపి సీనియర్ నాయకులు కేసవరాయనిపాళెం గ్రామానికి చెందిన రాజాపంతుల ప్రకాస్‌రావుకు మాతృవియోగమైంది. ప్రకాశరావు తల్లి రాజాపంతుల ఈశ్వరమ్మ(92) సోమవారం తన గ్రామంలో స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఈశ్వరమ్మ ఇప్పటివరకు తన పనులు తానే చేసుకుంటూ తుదిశ్వాస విడిచేవరకు ఆరోగ్యంగానే వున్నారు. ఈమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. పెద్దకుమారుడు ప్రకాశరావు లావేరు మండల జెడ్‌పిటిసితో పాటు ఇతర పదవులు చేపట్టారు. రెండో కుమారుడు తవిటిబాబు కేశవరాయునిపాళెం గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. ప్రకాశరావు తల్లీ మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీమంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, ఎచ్చెర్ల టిడిపి ఇన్‌ఛార్జి కిమిడి కళావెంకటరావు, లావేరు టిడిపి మండల అధ్యక్షుడు ముప్పిడి సురేష్, ఎచ్చెర్ల మాజీ ఎఎంసి ఛైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, మాజీ జెడ్‌పిటిసి పి.మధుబాబు, మాజీ ఎంపిపి మీసాల వెంకటరమణ తదితరులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈశ్వరమ్మ అంత్యక్రియలు మంగళవారం జరగనున్నాయని కుటుంబీకులు తెలిపారు.


పోస్టర్లను అందజేస్తున్న కామేశ్వరరావు

చంద్రబాబు అరెస్టు కక్షసాధింపు

పలాస : వైసిపి పాలనలో అరాచకంతో ప్రజలు విసిగిపోయారని, టిడిపిని ఆదరించాలని బిసిసెల్ రాష్ట్ర అధ్యక్షులు లొడగల కామేశ్వరరావు కోరారు. బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా సోమవారం 4, 13, 21 వార్డుల్లో 6, 9, 16 పోలింగ్ బూత్‌లో పర్యటించి ఇంటింటికీ వెళ్లి పోస్టర్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ సిఎంచంద్రబాబును వైసిపి ప్రభుత్వం కక్షసాధింపు చర్యల్లో భాగంగా అరెస్టు చేశారని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మరో ఆరు నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు సిఎం జగన్మోహనరెడ్డికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. తమ ప్రభుత్వం వస్తే పేద ప్రజలను ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో కొత్త సత్యం, గొళ్ల చంద్రరావు, చెల్లూరి రామకృష్ణ, కొండె నర్సింహం, సకలాభక్తు విశ్వనాథం, భీమ, సి.రమేష్, ఉదయపురం కుదు మురళి, తిరుపతి, బాబూరావు పాల్గొన్నారు.

నేడు నేత్ర వైద్య శిబిరం

పలాస: పలాస సత్యసాయి మందిరం వద్ద మంగళవారం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యాన మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రతినిధి మల్లా రామేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్‌ఆర్ కంటి వెలుగు, విశాఖ శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యాన ఈ నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని అన్నారు. కంటి రోగులు ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డు, బ్యాంకు పుస్తకం జిరాక్స్‌లతో హాజరుకావాలని కోరారు.

కరువు ప్రాంతంగా ప్రకటించాలని వినతి

ప్రజాశక్తి- పలాస

నియోజకవర్గం పరిధిలోని పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని రైతాంగ సమస్యల సాధన కమిటీ, మహేంద్ర చైతన్య రైతు సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు ఆర్‌డిఒ సీతారామ్మూర్తిని సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మూడు మండలాలూ వ్యవసాయ ఆధారిత ప్రాంతమని అన్నారు. రైంతాంగం ఏటా జూన్ మొదటి వారంలో ఊబాలు ప్రారంభించి అక్టోబరు వరకు జరుగుతున్నాయని అన్నారు. అయితే వర్షాలు పూర్తి స్థాయిలో కురవకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ వర్షపాతం కన్నా చాలా తక్కువగా నమోదైందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తిత్లీ తుపానులో నష్టపోయిన


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నష్టపరిహారం అందలేదని అన్నారు. జీడి రైతు సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. వరి పంటలు పాడైనందున రబీ సీజన్‌లో అపరాలు, చిరుధాన్యాలు, వేరుశనగ విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను తక్షణమే మాఫీ చేసి కొత్త రుణాలను మంజూరు చేయాలన్నారు. పంటల బీమా అమలు చేయాలన్నారు. వినతిపత్రం అందజేస్తున్న వారిలో కొర్ల హేమరావు చౌదరి, మామిడి మాధవరావు, బి.కామేశ్వరరావు, ఎం.రామారావు, చలపతిరావు, ముకుందరావు, దుర్యోధన ఉన్నారు.

పాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పలాస : కరోనా సమయంలో రద్దు చేసిన పాసింజర్ రైళ్లను వెంటనే పునరుద్ధరించాలని, అలాగే ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలను పెంచాలని ఎఐవైఎస్, ఎఐఎస్ఎఫ్ నాయకులు గోరు వాసుదేవరావు, చెల్లూరు రవిలు డిమాండ్ చేశారు. ఈ మేరకు పలాస రైల్వేస్టేషన్ మేనేజర్ సపన్‌దాస్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో రెండు జనరల్ బోగీలు ఉంచి మిగిలినవన్నీ రిజర్వు నడుపుతుండడం వల్ల పేదలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వందేభారత్ రైళ్లలో అన్ని తరగతుల ప్రజాలూ ప్రయాణించే విధంగా టిక్కెట్ల ధరలు నిర్ణయించాలన్నారు. విమాన ఛార్జీలతో సమానంగా వందేభారత్ టిక్కెట్లు ఉన్నాయని, వాటిని తగ్గించాల్సిన అవసరముందని అన్నారు. సంస్కరణల పేరుతో రైల్వేను ప్రయివేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని, దాని వల్ల రైల్వే ఛార్జీలు పెరగడంతో పాటు రైల్వే ఉద్యోగాలూ రాకుండా పోతాయని అన్నారు. రైల్వే ప్రయివేటీకరణ ఆలోచనలు విరమించుకొని ప్రభుత్వ రంగ సంస్థలోనే కొనసాగించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో పవన్, కృష్ణ, వెంకటేష్, శ్యామ్యుల్ ఉన్నారు.

అరసవల్లిలో చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

దేవాదాయ శాఖ ఆధ్వర్యాన అరసవల్లి వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ ప్రాంగణంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన, వక్తృత్వపు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ఆలయ ఇఒ వి.హరి సూర్యప్రకాష్ బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. వ్యాసరచన పోటీల్లో జూనియర్స్ విభాగంలో ఎ.గాయత్రి మొదట బహుమతి, బి.యేశ్వస్విని రెండవ బహుమతి, వి.హంసాయి మూడవ బహుమతి, సీనియర్స్ విభాగంలో వి.మురళి మొదటి బహుమతి, కె నరేంద్ర రెండవ బహుమతి, కె.లిఖిత మూడవ బహుమతి, వక్తృత్వ పోటీల్లో జూనియర్స్ విభాగంలో విశాలాక్షి మొదటి బహుమతి, రినీషా రెండవ బహుమతి, షణ్ముఖ లక్ష్మీ మూడవ బహుమతి,


మెమోంటోను అందజేస్తున్న ఇఒ హరి సూర్యప్రకాష్

సీనియర్స్ విభాగంలో సత్య హిందు, వి.రోహిణి రెండవ బహుమతి, దేవి చరణ్ మూడవ బహుమతి, చిత్రలేఖన పోటీల్లో జూనియర్స్ విభాగంలో ఎల్.పవన్ కుమార్ మొదటి బహుమతి, పి.వరుణ్ తేజ్ రెండవ బహుమతి, ఆర్ వార్షిణి మూడవ బహుమతి, సీనియర్స్ విభాగంలో కె. నీలరాణి మొదటి బహుమతి, వి.కిరణ్ ఆదిత్య రెండవ బహుమతి, పి.అఖిల మూడవ బహుమతిని దక్కించుకున్నారు.

నేరుగా ప్రజల వద్దకే వైద్యం

ప్రజాశక్తి- పలాస

మండలంలోని మాకన్నపల్లిలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో 305 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కిడ్నీ వ్యాధికి సంబంధించి 26, చెవి గొంతు వ్యాధి సంబంధించి ఇద్దరికి, నేత్రాలకు సంబంధించిన 76 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సైని దేసయ్య, ఎంపిడిఒ రమేష్ నాయుడు ఆధ్వర్యాన రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం


బూర్జ : స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎంపిపి దీప

వైద్యాధికారులు ప్రశాంతి, అంజలి, మురళీకృష్ణ, ఎ.భాగ్యరాజ్, బోనెల గోపాల్, రుషికేశ్వరారావు, సత్యవతి, శ్యామలాదేవి, ధనలక్ష్మి, చెన్నారావు, రామారావు, పార్వతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పొందూరు: మండలం నందివాడ గ్రామంలో కింతలి పిహెచ్‌సి ఆధ్వర్యంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని సుమారు 390 మందికి వైద్య పరీక్షలు జరిపి మందులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మజ్జి శైలజ, మొకర శంకరరావు, ఎంపిడిఒ సీపాన హరిహరరావు, వైద్యాధికారులు శివశంకర్, సాగరిక, పిహెచ్ఎన్ సూర్యకుమారి, ఎంఎల్‌హెచ్‌పి స్వాతి, ఎఎన్ఎం రోజా రమణి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బూర్జ: మండలంలో నీలంపేట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సోమవారం


పొందూరు : రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

నిర్వహించారు. రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి చిరంజీవి నాగు, ఎంపిపి కె. దీప హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులు ఉండేవారు ఎటువంటి భయాందోళన పడాల్సిన అవసరం లేదని, ప్రతి నెల మీ ఇంటికి వచ్చే ఆశా వర్కర్, ఎఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి ఫ్యామిలీ వైద్య కార్డు ద్వారా ఇంటి దగ్గరే వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జల్లు ఆదినారాయణ, ఎంపిటిసి మజ్జి నరసరావు, వైద్యులు రాజశేఖర్, పావని, రోజా, హెల్త్ సూపర్‌వైజర్లు, ఎంపిడిఒ రవీంద్రబాబు, వివిధ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

లోకేష్ దృష్టికి లక్ష పోస్టుకార్డుల ఉద్యమం

ప్రజాశక్తి- రణస్థలం

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మద్దతుగా ప్రజల సంతకాలతో సేకరించిన లక్ష పోస్టుకార్డు ఉద్యమంపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దష్టికి టిడిపి ఉత్తరాంధ్ర శిక్షణ శిబిరం మాజీ డైరెక్టర్, ఎచెర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలిశెట్టి అప్పలనాయుడు తెచ్చారు.


లోకేష్‌కు వివరిస్తున్న అప్పలనాయుడు

సోమవారం లక్ష పోస్ట్ కార్డులతో ఢిల్లీ చేరుకున్న కలిశెట్టి అప్పలనాయుడు అక్కడే నివాసం ఉంటున్న టిడిపి సీనియర్ నాయకులు, ఎంపి గల్లా జయదేవ్ గృహంలో బస చేసిన లోకేష్‌ని నేరుగా వెళ్లి కలుసుకున్నారు. లోకేష్‌ని అప్పలనాయుడు కలుసుకొని చంద్రబాబు నాయుడుకి మద్దతుగా సేకరించిన లక్ష పోస్ట్‌కార్డు ఉద్యమం వివరించారు. ప్రజల సంతకాలతో సేకరించిన లక్ష పోస్ట్ కార్డులను భారత రాష్ట్రపతికి అందజేసేందుకు తీసుకు వచ్చినట్టు అప్పలనాయుడు లోకేష్‌కి వివరించారు.


పనులను పరిశీలిస్తున్న గిరిబాబు

భవన నిర్మాణ పనులు పరిశీలన

పలాస: నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే బిల్లులు చెల్లించడం కుదరదని మున్సిపల్ ఛైర్మన్ బల్ల గిరిబాబు కాంట్రాక్టరుకు హెచ్చరించారు. కాశీబుగ్గ సూదికొండ ప్రాంతంలో నిర్మిస్తున్న హెల్త్ సబ్ సెంటర్ శ్లాబ్ పనులను సోమవారం పరిశీలించారు. అలాగే మున్సిపాలిటీ పరిధి 13వ వార్డు న్యూకాలనీలో నూతనంగా నిర్మించే రహదారి పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన రెండున్నరేళ్ల పాలనలో మున్సిపాలిటీ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నామని అన్నారు. పార్టీలకతీతంగా వార్డుల అభివృద్ధికి కృషి చేసేందుకు ప్రయత్నిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ నాగేంద్ర కుమార్, కౌన్సిలర్ బొర కృష్ణారావు, పలాస ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ భవానీ, కౌన్సిలర్ సవర సోమేష్, ఎఇఇ అవినాష్, మున్సిపల్ విప్ దుర్గాశంకర్ పండాలు పాల్గొన్నారు.

అరసవల్లి సందర్శన

శ్రీకాకుళం అర్బన్: తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ(ఇపిడిసిఎల్) సూపరింటెండెంట్ ఇంజినీరుగా సోమవారం బాధ్యతలు చేపట్టిన ఎస్. కృష్ణమూర్తి అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించారు. బాధ్యతలు స్వీకరించేందుకు శ్రీకాకుళం వచ్చిన ఆయన అరసవల్లి వచ్చారు. అనంతరం స్వామివారి సేవల్లో పాల్గొన్న ఆయనకు అనివేటి మండపంలో అర్చకులు శేష


చిత్రపటాన్ని స్వీకరిస్తున్న ఎస్ఇ కృష్ణమూర్తి

వస్త్రాన్ని కప్పి మెమోంటోతో సత్కరించారు. ఆయనతో పాటు విద్యుత్ శాఖ డిఇఇలు బయ్యన్ననాయుడు, తాతాచార్యులు, డి-1 ఎఇ కమల్‌హాసన్ ఉన్నారు.

తేజేశ్వరరావు పర్యటన

ప్రజాశక్తి- మెళియాపుట్టి


పర్యటిస్తున్న తేజేశ్వరావు

పాతపట్నం నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలని విద్యావేత్త, నాయకులు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. మండలంలోని మెళియాపుట్టి, చాపర, పట్టుపురం, పెద్దలక్ష్మీపురం, పెద్ద జగన్నాథపురం, జోడూరు, జాడుపల్లి, గొప్పిలి తదితర గ్రామాల్లో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్నదే తన తపనని అన్నారు. పదవులు, హోదా కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని, తాను పుట్టిన ఈ ప్రాంతానికి తన వంతుగా ఏదైనా చేయాలని లక్ష్యంతోనే ఈ మార్గాన్ని ఎంచుకున్నానని అన్నారు. స్వార్థ రాజకీయాలతో రాష్ట్రంలో పాతపట్నం వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అత్యధికంగా వలసలు పోతున్నారని, వీరి కోసం ఆలోచించే వారినే పట్టం కట్టాలని కోరారు. యువతకు ఉపాధి కల్పించే నాయకులకు అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సరాలి సర్పంచ్ పడాల షణ్ముఖరావు, సిరిపురం యువసేన సభ్యులు పాల్గొన్నారు.

నేడు మెళియాపుట్టి మండల సమావేశం

మెళియాపుట్టి : ఈ నెల 10న మండల సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపిడిఒ పి.చంద్రకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు ఎంపిపి రానా ఈశ్వరమ్మ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు. విధిగా ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పూర్తి సమాచారంతో అధికారులు హాజరుకావాలని సూచించారు.

పలువురికి ఆర్థికసాయం



ఇచ్ఛాపురం : ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

ప్రజాశక్తి- కవిటి

ఇచ్ఛాపురం నియోజకవర్గం జనసైనికులు మరోసారి తమ ఉదారత చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని శవసానపుట్టుగాకు చెందిన ఈగల నాగేష్‌కు సోమవారం ఆర్థికసాయం అందించారు. ఆదివారం రాత్రి గ్రామానికి చేరుకున్న జనసైనికులు సేకరించిన రూ.40 వేలు నియోజకవర్గం ఇన్‌ఛార్జి దాసరి రాజు చేతులు మీదుగా బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ దాతల సాయం కోసం ఎదురుచూస్తున్న నాగేష్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జన సైనికులు డి.దివాకర్, టి.ఈశ్వరరావు, వల్లభ, రామ్మూర్తి, రాజశేఖర్, రామారావు, కామేష్, జగదీష్, కుమార్, సంతోష్, జయరాం పాల్గొన్నారు.

అంత్యక్రియలకు...

కవిటి పంచాయతీకి చెందిన పారిశుధ్య కార్మికుడు లిమ్మాయి రామ్మూర్తి ఆదివారం రాత్రి మృతి చెందారు. దీంతో అతని అంత్యక్రియల నిమిత్తం అతని భార్య శకుంతలకు స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు సోమవారం రూ.15 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఇఒ జి.వీరభద్రస్వామి, పంచాయతీ సిబ్బంది నూకరాజు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : రాష్ట్ర ఎలక్ట్రీకల్ వర్కర్స్ అండ్ కాంట్రాక్టర్స్ ట్రేడ్ యూనియన్ తరుపున వీరాస్వామి కుటుంబానికి రూ.25 వేలు, బియ్యం ప్యాకెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అధ్యక్షుడు కల్లేపల్లి శ్రీనివాసరావు, సలహాదారు మహమ్మద్ అమీర్ హంజా, వ్యవస్థాపకులు షేక్ మహమ్మద్, ఖాశిం సాహెబ్, ప్రధాన కార్యదర్శి బత్తిని సురేష్‌బాబు, సహాయ కార్యదర్శి కంతేటి శివరామారావు, ఖాశిం మిత్ర మండలి వ్యవస్థాపకుడు కాకర్ల శ్రీను, ఇచ్ఛాపురం యూనియన్ అధ్యక్షుడు రంగాల శ్రీనివాసరావు, కాయ శ్రీను పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : మండలంలోని కంబాలరాయుపేటలో పత్తి వెంకటరమణ లివర్ కేన్సర్‌తో బాధపడుతున్నాడు. వైద్యం చేయించుకునేందుకు ఆర్థికస్తోమత లేకపోవడంతో దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నారు. విషయం తెలుసుకున్న యువతరం సేవా సంస్థ సభ్యులు రూ.15 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యువతరం సేవాసమితి అధ్యక్షులు చింత మురళి, గోరకల అశోక్, కోడి నిహల్, గాడి అఖిల్, బడే దనుంజయ్ పాల్గొన్నారు.



కవిటి : ఆర్థికసాయం అందజేస్తున్న రాజు



పరామర్శిస్తున్న కృపారాణి

కృపారాణి పరామర్శ

ప్రజాశక్తి- నౌపడ

సంతబొమ్మాళి మండలం రుంకు హనుమంతపురం పంచాయతీ వార్డు మెంబరు పోలాకి నందీసు ఇటీవల విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. విషయం తెలుసుకున్న కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి మృతుడి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ఎన్ని మన్మథరావు, నాయకులు నారాయణరావు గ్రామస్తులు పాల్గొన్నారు.



నియామకపు పత్రాలను అందజేస్తున్న కలెక్టర్

నిబద్ధతతో విధులు నిర్వహించాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు సేవలంధించి వివిధ కారణాల వల్ల వారు మరణిస్తే ఆకుటుంబానికి అండగా నిలిచేందుకు కారుణ్య నియామకాలు తోడ్పడతాయని, అయితే నియామకం పొందిన తర్వాత అంతే నిబద్ధతతో నియమితులైన వారు ప్రజలకు సేవలందించాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 12మందికి వివిధ ప్రభుత్వ శాఖల్లో నియమిస్తూ కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. విధి నిర్వహణలో సమయపాలన, ప్రజలకు సేవ చేయాలన్న మంచి సంకల్పంతో పని చేయడం ద్వారా మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, డిఆర్.ఒ ఎం.గణపతిరావు, డిఆర్‌డిఎ పిడి విద్యాసాగర్, కలెక్టరేట్ ఎఒ రాజేశ్వరరావు, సెక్షన్ సూపరెండెంట్లు శ్రీనివాసరావు, శ్రీకాంత్, ప్రకాష్, సురేష్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటల సాగు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలోని ఎచ్చెర్ల మండలం కొంగరాం గ్రామంలో ప్రకతి వ్యవసాయ సిబ్బంది రైతులుచే ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పలు రకాల కషాయాలను, ద్రావణాలను తయారు చేయిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అరుణ ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే అనేక రకాలైన వస్తువులను కలపాలన్నారు. రైతులతో పేడ, మూత్రం, ఇంగువ ద్రావణాన్ని తయారు చేయించామన్నారు. ఈ ద్రావణాన్ని పంటలపై పిచికారి చేయడం వలన వేరుకుళు తెగులు నివారించ వచ్చునని తెలిపారు. అలాగే ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పంటల్లో వచ్చే పురుగులను, తెగుళ్లను సమర్ధవంతంగా నివారించుకోవచ్చన్నారు. జిల్లాలో రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పంటలు పండించడానికి చాలా ఆసక్తి చూపిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రమేష్ హేమలత, పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

సామూహికంగా కషాయాలు తయారీ

ఆమదాలవలస : మండలంలోని ప్రకతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో రైతులతో సామూహికంగా తూటికాడ కషాయాలను తయారు చేయించారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌ఛార్జి నక్క చిరంజీవి మాట్లాడుతూ వరి పంటలో వచ్చే సుడిదోమ నివారణకు రైతులతో ఈ కషాయాన్ని తయారు చేయించామని తెలిపారు. పంటలలో కషాయాలు పిచికారి చేయడం వలన పురుగులు ఉధృతి తగ్గుతుందని, రైతులు కషాయలను తయారు చేసుకోవడానికి బాగా ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సిబ్బంది తిరుపతి, లక్ష్మి, కృష్ణవేణి, జానకిరామ్ పాల్గొన్నారు.



ఆమదాలవలస : కషాయాన్ని తయారు చేస్తున్న రైతులు



ద్రావణాన్ని కలుపుతున్న రైతులు



పరామర్శిస్తున్న సంఘ నాయకులు

మృతుని కుటుంబాన్ని ఆదుకుంటాం

ప్రజాశక్తి- పలాస

మండలంలోని మాకన్నపల్లికు చెందిన సాలిని అశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న యాదవుల సంఘం జిల్లా చైర్మన్ చిన్నారావు, ఎంపిడిఒ ఎన్.రమేష్‌నాయుడు, గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్, మాజీ కౌన్సిలర్ రోణంకి శాంతికుమారి, మండల పంచాయతీ విస్తరణాధికారి మెట్ట వైకుంఠరావు, సర్పంచ్ సైని దేసయ్య పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకొనేందుకు కృషి చేస్తామన్నారు. వీరితో పాటు ఎంపిటిసి కోరాడ నిరోష, దాసరి వైకుంఠరావు, అమ్మ రామకృష్ణ, గ్రీన్ ఆర్మీ సభ్యులు ప్రదీప్ ఉన్నారు. అలాగే నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు లొడగల కామేశ్వరరావు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు దడేల్ నర్సింహులు, దాసరి తాతారావు ఉన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించండి

ప్రజాశక్తి - పాలకొండ

పర్యావరణాన్ని పరిరక్షించాలని, వన్యప్రాణులను కాపాడాలని ఫారెస్టు రేంజ్ అధికారి కె.తవిటినాయుడు విద్యార్థులకు సూచించారు. వన్యప్రాణి వారోత్సవాలు సందర్భంగా సెక్షన్ బీట్ ఆఫీసర్ కె.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో వెంకంపేట ఎంపియుపి పాఠశాలలో విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి సోమవారం బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎఫ్ఆర్ఒ మాట్లాడుతూ పరిసరాలతో పాటు పర్యావరణాన్ని కాపాడాలన్నారు. అడవులు అంతరించుకుపోవడంతోనే వన్యప్రాణులైన ఏనుగులు, పులులు మైదాన ప్రాంతాల్లోకి వస్తున్నాయన్నారు. వన్యప్రాణులు ఎదురైన సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.పరాంకుశంనాయుడు, అటవీ అధికారులు రవిబాబు, కె.నీలవేణి, కె.రాజ్యలక్ష్మి, కె.దాలినాయుడు, కుసుమకుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ట్రైఫాడ్ ద్వారా మార్కెటింగ్ సౌకర్యం

సీతంపేట: గిరిజన ఉత్పత్తులకు ట్రైఫాడ్ ద్వారా మార్కెటింగ్ సౌకర్యం కల్పించబడుతుందని జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్‌కుమార్ అన్నారు. సోమవారం సీతంపేట ఐటిడిఎలో నిర్వహించిన గిరిజన కళాకృతుల ప్రదర్శన మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతంపేటలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. సీతంపేటలో విడివికెలు చాలా బాగా పనిచేస్తున్నాయన్నారు. గిరిజన ఉత్పత్తులు కూడా చాలా బాగున్నాయన్నారు. సీతంపేట ప్రాంతంలో తయారయ్యే గిరిజన ఉత్పత్తులకు రాష్ట్రంలో మంచి డిమాండ్ ఉందన్నారు. విడివికెలకు జిసిసి తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఐటిడిఎ పిఒ కల్పనకుమారి మాట్లాడుతూ విడివికె సభ్యులు భవిష్యత్తులో వ్యాపారవేత్తలుగా తయారవ్వాల న్నారు. మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. తయారుచేసే గిరిజన ఉత్పత్తులు నాణ్యతతో ఉండాలన్నారు. ఐటిడిఎ నుంచి పూర్తి సహకారం అందేలా చర్యలు తీసుకొంటామని అన్నారు. ట్రైఫాడ్ రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ శాంకే మాట్లాడుతూ సీతంపేట గిరిజన ఉత్పత్తుల తయారీ విధానం బాగుందని, ఉత్పత్తులకు ప్యాకేజింగ్ చాలా బాగుందని అన్నారు. ట్రైఫాడ్ నుంచి మార్కెటింగ్ సౌకర్యం కలిగేలా అన్ని రకాల చర్యలు తీసుకొంటామన్నారు. దేశంలో అన్ని నగరాల్లో ఇటువంటి మేళాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మేళాలో వివిధ పాఠశాలల నుంచి ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలందర్నీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఐటిడిఎ ఎపిఒ రోసిరెడ్డి, జిసిసి డిఎం జి.సంధ్యారాణి, వెలుగు ఎపిడి రమణ, డిప్యూటీ డిఇఒ లిల్లీరాణి, జిసిసి మేనేజర్లు దాసరి కృష్ణ, గొర్లె నరసింహులు, ఎఎంఒ పి.కోటిబాబు, సిఎంఒ చిరంజీవులు, జిసిడిఒ రాములమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న జిసిసి ఎండి సురేష్‌కుమార్, ఐటిడిఎ పిఒ కల్పనాకుమారి

భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలి

వీరఘట్టం: ఉపాధ్యాయుల జీవితాలు, పిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవు బకాయిలు స్కూలు గ్రాంటు, ఎంఆర్‌సి సిబ్బంది సిఆర్‌పిల జీతాల జిపిఎస్ రద్దు కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు టి.రమేష్ అన్నారు. మండలంలోని తాలవరం, పనస నందివాడ, ఎంవిపురం, కుమ్మరిగుంట, నీలానగరం, బిటివాడ, వండువ, చిదిమి, పాలమెట్ట, డిపి వలస, సిబిఎం వలస, ఆడారు, పాపంపేట, బొడ్లపాడు, తూడి, ఎం.రాజుపురం, యు.వెంకంపేట, కత్తుల కవిటి, రేగులపాడు, హుస్సేన్‌పురం, తదితర పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.

గ్రామదర్శిని ప్రజా చైతన్య అవగాహన

సీతంపేట: మండలంలోని కొత్తవలస, పెదరామ, ఉప్పర జమ్మి, సీతంపేట, రామనగరంలో ఆదివారం రాత్రి మన్య ప్రగతి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు, సంస్కృ - సంప్రదాయాలు, గ్రామాలాభివృద్ధి మానవ సంబంధాలు పై 'గ్రామ దర్శిని - ప్రజా చైతన్య అవగాహనా కార్యక్రమం' నిర్వహించారు. మన్య ప్రగతి చైర్మన్ గేదెల రవికుమార్ గ్రామదర్శిని ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నారు.